# తండ్రి బాటన తనయుడు - రియల్ లయన్ డాక్టర్ అరిగపూడి విజయ్ కుమార్

జీవితంలో ఒచ్చే కష్ట సుఖాలకు యెవరూ అతీతులు కారు. సుఖాన్ని యెంత సులభంగా ఆస్వాదిస్తామో, కష్టాలని అంత సునాయాసంగా అధిగమించడం అందరి తరం కాదు. కాకపోతే పట్టుదల అంకితభావంతో పాటు ఒక లక్ష్యం తో పయనించేవారికి మాత్రం ఇది సాధ్యమే. ఇలాంటి వారు సహజంగా సామాజిక సేవలోనూ ముందుంటారు. తమ సామర్థ్యం, చేయగలిగిన సత్తా వారిని తమ సమస్యలనే కాదు, ఎదుటివారి సమస్యలని సైతం తీర్చేలా చేస్తూ ఉంటుంది. ఇలాంటి వారు గెలుపు దిశగానే అడుగులు వేస్తుంటారు. వారిలో ఉండే విల్ పవర్ వల్ల, తమనే కాదు తమ చుట్టూ ఉన్న పదిమందిని కూడా ఆదుకుని మరీ స్వాంతన చేకూరుస్తూ ఉంటారు.

ఈ కోవలోకే వస్తారు లయన్ డాక్టర్ అరిగపూడి విజయ్ కుమార్. నాణేనికి బొమ్మ బొరుసు ఉన్నట్లుగా ప్రజా సేవ చేసేవారిలో హోదా కోసం చెసే వారు ఒక వైపు ఉంటే, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేసే లయన్ విజయ్ కుమార్ గారి వంటి వారి ఇంకో వైపు కనిపిస్తూ ఉంటారు. తన సుదీర్ఘ కెరీర్లో విజయ్ కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా అందించారు. విరాళాలు సేకరించి ఈ కార్యక్రమాలు నిర్వహించడం ఒక ఎత్తయితే, తనకున్న ఆస్తులను సైతం కొంత ఇలాంటి వాటికోసం అందించడం మరో ఎత్తు. ఇలా చేసే వారు చాలా తక్కువ మంది మాత్రమే ఉంటారు. అందులో విజయ్ కుమార్ ఒకరు.

తన జీవితంలో సహజ లక్షణమైన సేవ దృక్పధం గురించి మట్లాడుతూ, విజయ్ కుమార్ గారు, "ఈ ఆలొచనా సరళి, సేవని ఓ అభిరుచిగా కాకుండా దీక్షతో చేయడం వంటివి వారి తల్లి తండ్రులు నేర్పిన గుణ గణాలని అంటూ ఉంటారు. యెంత పెద్ద సభలోనైనా ఈ మాట ఖచ్చితంగా చెప్తూ ఉంటారు. అలాంటి తల్లి తండ్రుల నీడన పెరగడం ప్రతి ఒక్కరు కూడా అదృష్టంగా భావించవచ్చు.

### శ్రీ అరిగపూడి పూర్ణచంద్రరావు – నాంచారమ్మ గార్ల కుటుంబ నేపథ్యం :

లయన్ విజయకుమార్ గారి తల్లిదండ్రులు శ్రీ అరిగపూడి పూర్ణచంద్రరావు – నాంచారమ్మ దంపతులు. ఇరువురూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, చదువుకునే పిల్లల అభివృద్ధి కోసం యెనలేని కృషి చేసారు. వారి స్వగ్రామం కృష్ణాజిల్లా అంగ లూరు . తాతలకాలం నుంచి వారిది రైతు కుటుం బమే. పూర్ణ చంద్రరావు కృష్ణాజిల్లాలోని మొవ్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. వారి సతీమణి నాంచారమ్మ గారు, తెలుగు పండిట్. ఆవిడ తెలుగు ఉపాధ్యాయినిగా అక్కడే పని చేసారు. వారి మూడో సంతానమైన విజయ్ కుమర్, అక్కడే తన బాల్యాన్ని గడిపారు.

వారిది ఒక ఉన్నత ఆశయాలు, విలువలు పాటించే కుటుంబం. ఆరుగురు సంతానంలో నాలుగో వారుగా 1950లో విజయవాడలో జన్మించారు విజయ్ కుమర్. అక్కడే తన బాల్యాన్ని కూడా గడిపారు. "అమ్మానాన్నలే నా గురువులు. అందువల్ల అటు కొడుకుగా, ఇటు విద్యార్థిగా రెండు విధాలు గానూ ప్రయోజనం పొందాను" అంటుంటారు ఆయన.

బాల్యంనుంచీ ప్రథమశ్రేణి విద్యార్థి, మంచి క్రీడాకారుడు విజయకుమార్ అయిన విజయ్ కుమార్, జీవితంలో కూడా అదే విధంగా రాణించారు. తను సాధించిందంతా తన తల్లి తండ్రుల ఆశీర్వాదమే అని నమ్ముతారు.

### శ్రీ అరిగపూడి పూర్ణచంద్రరావు గారి గురించి:



విజయవాడలోని కానూరులో పూర్ణచంద్రరావు స్థాపించిన చాచా నెహ్రూ కాన్వెంట్ స్కూల్‌ను అప్పటి సీఎం జలగం వెంకట్రావు ప్రారంభించారు. చిత్రంలో జలగం వెంకట్రావు, అప్పటి స్థానిక ఎమ్మెల్యే అక్కినేని భాస్కరరావు, ప్రసంగిస్తున్నది పూర్ణచంద్రరావు

అరిగపూడి పూర్ణచంద్రరావు గారు బుద్ధి కుశలత, మంచి అవగాహన, సామాజిక స్పృహ, కార్యాచరన పట్ల చురుకుదనం ఉన్న వ్యక్తి. ప్రధానోపాధ్యాయుడిగా ఉంటూ, వారి ప్రాంతం లోని అనేక సామాజిక విషయాల్లో తన వంతు కృషి చెసేవారు . గ్రామంలో రెండు గ్రూపుల మధ్య విభేదాలు తొలగించి అందరూ ఒక్క త్రాటి మీద నడిచేలా చేసారు పూర్ణచంద్రరావు. 20 ఏళ్ల పాటు కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ గా పని చేశారు. 10 ఏళ్ల పాటు టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. కాకాని వెంకటరత్నానికి రాజకీయ ఉపన్యాసాలు రాసిచ్చేవారు. ఒక రకంగా కాకానికి అనధికారిక పీఏగా ఉండేవారు. మంత్రిగా పని చేసిన దివంగత చనుమోలు వెంకట్రావు, ముఖ్యమంత్రిగా పనిచేసిన జలగం వెంకట్రావులు ఇద్దరూ పూర్ణచంద్రరావు గారి శిష్యులు.

కొంత కాలం తరువాత వారు కుటుంబంతో జడ్చర్ల లో స్థిరపడ్డారు . మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్లలో అరిగపూడి పూర్ణచంద్రరావు, నాంచారమ్మలది ఉన్నత కుటుంబం. రైతు కుటుంబానికి చెందిన పూర్ణచంద్ర రావు ఎదుటివాడు కష్టాల్లో ఉంటే.. వెంటనే ఆదుకునే వారు. ఎవరికీ ఎలాంటి సాయం కావాల్సి వచ్చిన తన వంతు ముందుగానే అందించే వారు.

ఏ సమాజం తన ఉన్నతికి తోడ్పడిందే.. అదే సమాజానికి కొంత కేటాయించడం కనీస ధర్మం అనుకునే వారు ఆయన. అదే సేవా దృక్పథం కుమారుడు విజయ్ కుమార్ కు అలవడింది. ఈ

దాతృత్వంతోనే ఆయన లయన్స్ క్లబ్ పట్ల ఆకర్షితులయ్యారు. లయన్స్ క్లబ్లో ఒక సభ్యుడిగా చేరి డిస్ట్రిక్ట్ గవర్నర్ స్థాయికి ఎదగడం అంటే... ఎంతో శ్రమించాలి. ఇది చాలా కొద్దిమందికి మాత్రమే లభిస్తుంది.

### వారి తండ్రిగారి గురించి విజయ్ కుమార్ గారి మాటల్లో

ప్రతి మనిషి ఉన్నతంగా ఎదగాలంటే అతడికి తప్పకుండా పరోక్షంగా సమాజం సహకరించినట్లే. అదేలేకపోతే మనిషి ఎదిగి ఉండేవాడు కాదు అని రీజనింగ్ చెప్పే విజయ్కుమార్, ఏ సమాజం మన ఉన్నతి తోడ్పడిందో దానిలో కొంత భాగం అదే సమాజానికి కేటాయించడం మన బాధ్యత, ధర్మం అన్నారు. ఇది వంశపారంపర్యంగా మా ఇంట వస్తున్న సాంప్రదాయం. ఇది మా నాన్నగారి నుంచి నేర్చుకున్న తొలిపాఠం అన్నారు.

30యేళ్ళు పనిచేసి, 1995లో సమాజసేవకు అంకిత మయ్యారు. విజయకుమార్. "పిల్లలకు ఇవ్వాల్సింది చదువూ, సంస్కారం, మానవత్వమే తప్ప ఆస్తులు కాదు" అంటారాయన. "నా పిల్లలు నా ఆస్తిపాస్తులను కోరుకో లేదు. స్థిరచిత్తం, ఆత్మవిశ్వాసంతో తమ జీవితాల్ని తామే నిలబెట్టుకుంటామని వాళ్ళు చెప్పడంతో, 'బిడ్డలకు మనం ఇవ్వాల్సింది చదువూ, సంస్కారం, దాంతోపాటు, మనకు ఉన్నదాంట్లో కొంత సమాజా నికి తిరిగి ఇవ్వాలి' అని మా నాన్నగారు చెప్పిన విషయాలు గుర్తుచేసుకుని, అప్పటినుంచీ పాతికేళ్ళుగా సమాజసేవలోనే నిమగ్నమయ్యాను" అన్నారు విజయకుమార్.

### శ్రీ అరిగపూడి పూర్ణచంద్రరావు గారి పేరిట లయన్ విజయ్ కుమార్ సమాజానికి అందించిన సేవలు -"సమాజానికి తిరిగి ఇచ్చిందే మన అసలైన ఆస్తి"

సమాజంలో పదిమందికీ ఉపయోగపడే వ్యక్తులెప్పుడూ భిన్నంగా కనిపిస్తారు. సమాజంకోసం భిన్నంగా ఆలోచిస్తారు. "వొట్టి మాటలు కట్టిపెట్టోయ్... గట్టిమేల్ తలపెట్టవోయ్..... సొంతలాభం కొంత మానుకు పొరుగు వాడికి తోడు పడవోయ్..." అన్నారో వైతాళికుడు. అక్షరాలా ఆ విలువలనే పాటిస్తూ తల్లిదండ్రుల వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు లయన్ డా. అరిగపూడి విజయకుమార్. కోట్లాది రూపాయల భూములు విక్రయించి ఆ సొమ్మంతా సమా జపరం చేశారాయన. విద్య, వైద్య, సాంస్కృతిక కళారంగాలకు పాతికేళ్ళుగా సేవలు అందిస్తూ, సంపాదించినదంతా తిరిగి సమాజానికే ఖర్చు పెడుతున్నారు. "సమాజానికి తిరిగి ఇచ్చిందే మన అసలైన ఆస్తి" అంటున్న ఆయన సమాజానికి అందించిన సేవలు కొన్నింటి గురించి టూకీగా:

- *జడ్చర్ల లో ప్రజా సేవార్థం ఆస్పత్రి నిర్మాణం*
  1991లో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ గా ఉన్నప్పుడు జడ్చర్ల సమీపంలోని రాజాపూర్లో అరిగపూడి నాంచా రమ్మ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించారు. ప్రజలు మౌళిక వైద్య సదుపాయాల కోసం పడుతున్న ఇక్కట్లను గమనించి , తనకు జన్మనిచ్చిన తల్లి పేరిట, హాస్పిటల్ను కట్టించి ఇవ్వడం జరిగింది. ఈ హాస్పిటల్ ద్వారా యెంతో మంది వైద్య సహాయం అందుకున్నారు. తెలుగురాష్ట్రాల్లో ఇలా ఎక్కడా ఒక దాత. పేరిట ప్రభుత్వ ఆసుపత్రి ఉండదు. ఈ ఘనత విజయకుమార్ తల్లిగారికే దక్కింది.

- *బాదేపల్లి మార్కెట్ యార్డ్ నిర్మాణం*


తల్లిదండ్రుల పేరు మీద ఆసుపత్రి, మార్కెట్ యార్డు
20 ఎకరాల స్థలం విరాళం

1991లో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్గా ఉన్నప్పుడు జడ్చర్ల సమీపంలోని రాజాపూర్లో తల్లిదండ్రుల పేరు మీద ఆసుపత్రి నిర్మించారు. జడ్చర్లలో మార్కెట్ యార్డుకోసం 20 ఎకరాల స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. ఈ యార్డును గత ఏడాది సీఎం రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "నా దగ్గరకు భూములివ్వండి... పరిశ్రమలు పెడతాం అని వచ్చేవారు ఎక్కువ. అలాంటిది.. ప్రజలందరికీ ఉపయోగపడే పని కోసం ఏకంగా 20 ఎకరాలు ఉచితంగా ఇవ్వడం చాలా గొప్ప విషయం" అని విజయ్కుమార్ను అభినందించారు.

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మార్కెట్ యార్డ్ను ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్. చిత్రంలో విజయ్కుమార్

  జడ్చర్ల యేరియా లోని పత్తి రైతులు పడే కష్టాలు, ఇబ్బందులు, గమనించి మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సొంతస్థలం తండ్రి అరిగపూడి పూర్ణచంద్రరావు, నాంచారమ్మల పేరుమీద మార్కెట్ యార్డ్ ఇవ్వగా వారి విగ్రహాలను ముఖ్యమంత్రి వై.ఎస్. ఆవిష్కరించారు. సరైన మార్కెట్ యార్డు లేక పండిన పంటను దళారీలు పాలు లేదంటే కనీసం గిట్టు బాటు ధర రాని పరిస్థితిలో ఎంతకో అంతకు అమ్ముకోవాల్సిన దుస్థితిని గమనించి తనకున్న 60 ఎకరాల భూమిలో , 20 ఎకరాల భూమిని 2008లో (ఆనాడు దీని విలువ రూ. 8 కోట్లు) మార్కెట్ యార్డు నిర్మాణానికి ఇచ్చేశారు. ఈ యార్డ్ ఆవరణలో మహబూబ్ నగర్ రైతులే కాకుండా, ఇతర జిల్లా రైతులకు ఉపయోగపడుతోందంటే ఈ యార్డ్ ఎంత పెద్దదిగా నిర్మించారో అర్థమవుతోంది.

మచ్చుకి ఇవి రెండూ ఐతే, తల్లి తండ్రుల స్ఫూర్తి తో ఇంక యెన్నో ప్రతిష్ఠాత్మకమైన సేవలు దేశానికి అందించారు. 40 మందికి పైగా హార్ట్ ఆపరేషన్స్ చేయించిన ఘనత వీరికే దక్కుతుంది. లయన్స్ గవర్నర్ గా పనిచేసి పలు పాఠశాలలు, బస్సు షెల్టర్లు, అసుపత్రులు నిర్మించారు. అంబులెన్సులు కూడా సమకూర్చారు. ఒకే రోజు 324 మందికి కంటి చికిత్సలతో పాటు 1997లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 20 వేల యూనిట్ల రక్తం ఒక సంవత్సరంలోనే ఏర్పాటు చేసిన ఘనత విజయ్ కుమార్ గారికే దక్కుతుంది.

అవిశ్రాంతంగా ఇలా పలు సేవా కార్యక్రమాలు చేసిన లయన్ విజయ్ కుమార్ ప్రస్తుతం యువ లయన్స్ సభ్యులకు తన సలహాలు సూచనలు అందిస్తూ వారిని నడిపిస్తున్నారు.

రోజురోజుకు విస్తరిస్తున్న విజయ్ కుమార్ గారి సేవలలో వారి తల్లితండ్రుల ప్రేరణ కొట్టొచినట్లు కనిపిస్తుంది. భవిష్యత్తులో వీరి ఆధ్వర్యాన ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించబడి, ప్రతి ఒక్కరి హృదయంలో శ్రీ పూర్ణచంద్రరావు నాంచారమ్మల వారసత్వం గా చిరస్థాయిగా నిలవాలని ఆశిద్దాం.